




# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 31

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శనివారం 7 జూన్ 2025


## తీరంలో సందడే సందడి

- వివిధ రకాల పోటీలు ప్రారంభించిన మంత్రి కొల్లు
- హెలీ రైడ్ స్పెషల్
- పోటెత్తిన పర్యాటకులు
- సినీ రంగ ,సాంస్కృతిక కళాకారులు ప్రత్యేక ఆకర్షణ











**మచిలీపట్నం,కలంకౌంటర్ :** సినీ రంగం కళాకారుల కార్యక్రమాలు,సాంస్కృతిక కార్యక్రమాలు,వివిధ రకాల క్రీడా పోటీలు,పలు రాష్ట్రాల నుంచి వచ్చిన వందలాది మంది క్రీడాకారులు, హెలీ రైడ్...ఎన్నో రకాల కార్యక్రమాలతో మసులా బీచ్ ఫెస్టివల్ వేలాది మంది పర్యాటకుల మనసు దోచుకుంది.తీరం పులకరించింది.అడుగడుగునా పర్యాటకులను మంత్ర ముగ్ధుల్ని చేసే భారీ ఏర్పాట్లు,సంస్కృతి చాటి చెప్పేలా,విద్యుద్దీపాల నడుమ ,ఆహ్లాదకరమైన వాతావరణం లో ఆనంద డోలికల్లో మునిగిపోయారు పర్యాటకులు. వివిధ ప్రాంతాలు నుంచి పర్యాటకులు బీచ్ ఫెస్టివల్ కు పోటెత్తారు. మచిలీపట్నం నుంచి బీచ్ ఫెస్టివల్ ప్రాంగణం వరకు పర్యాటకుల వాహనాలతో రహదారి కళకళ లాడుతోంది.

- 2లో

## 8 జిల్లాలతో 'విశాఖ ఎకనమిక్ రీజియన్'

- 2032 నాటికి 120 బిలియన్ డాలర్ల ఎకానమీ
- మూలపేట %-% కాకినాడ మధ్య బీచ్ రహదారి అభివృద్ధి
- మరో ముంబైలా విశాఖను తీర్చిదిద్దేలా ప్రణాళికల అమలు
- 20 లక్షల మందికి 'వర్క్ ఫ్రమ్ హోమ్' కార్యాచరణ
- నీతి ఆయోగ్‌తో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- వివిధ ప్రాజెక్టుల కోసం లక్ష ఎకరాలు గుర్తించాలని ఆదేశం





**అమరావతి, కలంకౌంటర్ :** 'విశాఖ ఎకనమిక్ రీజియన్'ను ఆంధ్రప్రదేశ్‌కు గ్రోత్ ఇంజిన్‌గా తీర్చిదిద్దాలని... 2032 నాటికి 120 బిలియన్ డాలర్ల సంపద సృష్టి ఈ రీజియన్ నుంచి జరగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. వచ్చే ఏడేళ్లలో విశాఖను మరో ముంబై నగరంలా తీర్చిదిద్దాలని నిర్దేశించారు. విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ పరిధిలోని విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, కాకినాడ, తూర్పు గోదావరి, ఏఎస్ఆర్, మన్యం.. మొత్తం 8 జిల్లాల పరిధిలో ఎకనమిక్ యాక్టివిటీ పెరిగేలా ప్రాజెక్టులు నెలకొల్పాలన్నారు. 8 జిల్లాల్లో వివిధ ప్రాజెక్టుల కోసం లక్ష ఎకరాలు గుర్తించాలని అధికారులను ఆదేశించారు. 36 వేల చదరపు కిలో మీటర్ల విస్తీర్ణం, 15.5 మిలియన్ జనాభా కలిగివున్న విశాఖ రీజియన్‌లో ప్రస్తుతం 49 బిలియన్ డాలర్ల జీడీడీపీ నమోదవుతోందని... 2032 నాటికి 20 నుంచి 24 లక్షల మేర ఉద్యోగాలు పెరిగేందుకు అవకాశం ఉండటంతో ఈ ప్రాంతం రాష్ట్ర పురోగతిలో కీలకం కానుందన్నారు.

**7 గ్రోత్ డ్రైవర్లు గుర్తింపు :** శుక్రవారం సచివాలయంలో జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో 'విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్'గా అభివృద్ధి చేసే అంశంపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. 6 పోర్టులు, 7 మాన్యుఫాక్చరింగ్ నోడ్లు, 17 మేజర్ వ్యవసాయ క్షేత్రాలు, 6 సర్వీస్ హబ్స్, 12 పర్యాటక హబ్స్‌తో విశాఖ ఎకనమిక్ రీజియన్‌ను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. దీనిపై నీతి ఆయోగ్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. పోర్టు, ఐటీ, వ్యవసాయం, పర్యాటకం, హెల్త్ కేర్, పట్టణీకరణ, మౌలికవసతుల కల్పన... ఇలా 7 గ్రోత్ డ్రైవర్లుగా రూపొందించిన ప్రణాళికలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇందుకోసం అత్యంత ప్రాధాన్యమైన 41 ప్రాజెక్టులను చేపట్టాల్సి ఉందన్నారు.

**సాకారమైతే ఫలితాలు ఇలా:** విశాఖ ఎకనమిక్ రీజియన్ ప్రణాళికలు అమలు చేయగలిగితే వచ్చే 7 ఏళ్లలో 7.5 లక్షల గృహాలు, 10,000 హోటల్ రూములు, 20 వరకు ఇన్నోవేషన్ సెంటర్లు, 10 కాలేజీలు, 7,000 ఆస్పత్రి బెడ్స్, 20,000 హెక్టార్ల పరిధిలో పరిశ్రమలు, 80 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో కార్యాలయ సముదాయం, 60 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో గోదాములు అదనంగా సమకూరతాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

**సముద్ర తీరం - సంపద నిలయం :** 'మూలపేట–విశాఖపట్నం, విశాఖపట్నం–కాకినాడ మధ్య బీచ్ రహదారులు నిర్మిస్తాం. వీటిని జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తాం. సముద్ర తీరం సంపద నిలయం దానిని మరింత వినియోగించుకునేలా చూడాలి. పర్యాటకాన్ని పరిశ్రమగా గుర్తించాం, నూతన పాలసీ పెట్టుబడిదారులకు ఎంతో అనుకూలం. భవిష్యత్ అవసరాల దృష్ట్యా యువతకు నిరంతరాయంగా నైపుణ్య శిక్షణ అందిస్తాం. వర్క్ ఫ్రమ్ హోమ్ – నాలెడ్జ్ ఎకానమి అవుట్ సోర్సింగ్ విధానాలు అవలంభిస్తున్నాం. వర్క్ ఫ్రమ్ హోమ్ కింద 20 లక్షల మందికి అవకాశం కల్పించాలని ప్రయత్నిస్తున్నాం.' అని ముఖ్యమంత్రి అన్నారు.

**సమీక్షలో చర్చించిన మరికొన్ని అంశాలు :** దేశంలోని టాప్ 3 స్టీల్ పరిశ్రమలతో స్టీల్ హబ్‌గా తీర్చిదిద్దడం... అలాగే పెట్రో కెమికల్స్, గ్యాస్ గ్రిడ్, పోర్టుల అభివృద్ధి, పెట్రోకెమికల్స్–మెడికల్ టెక్, షిప్ బిల్డింగ్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, క్లీన్ టెక్, లేబర్ ఇంటెన్సివ్ మాన్యుఫాక్చరింగ్‌పై దృష్టి పెట్టాలని నిర్ణయం. వచ్చే 7 ఏళ్లలో ఐటీ రంగంలో కనీసం 4 నుంచి 5 లక్షల ఉద్యోగాల కల్పన జరిగేలా లక్ష్యం. డేటా సెంటర్లు, స్టార్టప్‌లు–ఇన్నోవేషన్ సెంటర్లు ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వడం. ప్రస్తుతం కొనసాగుతున్న 4 రైల్వే ప్రాజెక్టులతో పాటు అదనంగా 2032 కల్లా మరో 7 కొత్త రైల్వే ప్రాజెక్టులు పూర్తిచేయడం. మాన్యుఫాక్చరింగ్ నోడ్స్, పోర్టులకు అనుకూలించేలా కొత్తగా 9 రోడ్డు ప్రాజెక్టులు చేపట్టడం. 2028–30 కల్లా 77 కి.మీ. మేర నిర్మించే వైజాగ్ మెట్రో ప్రాజెక్టుపై చర్చించారు.

**ఏపీ విద్యుత్ సంస్కరణలు దేశానికే ఆదర్శం :** '1998లో విద్యుత్ సంస్కరణలు దేశంలోనే తొలిసారిగా తీసుకువచ్చాం. 2014లో రెన్యువబుల్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇచ్చాం. ఇప్పుడు అదే అత్యంత చవకైన విద్యుత్ ఉత్పత్తికి అవకాశం కల్పించింది. టెక్నాలజీ పరిధి పెరిగింది. దీనిని విద్యుత్ రంగంలో వినియోగించే అద్భుతాలు సాధించాం. ఇప్పుడు ప్రజలే ఉత్పత్తిదారులు–వినియోగదారులుగా చేసేలా నూతన విధానాలు అమలు చేస్తున్నాం. ఎవరి విద్యుత్ వాళ్లే

- 2లో







# పేద విద్యార్థినులు ప్రతిభతో ఎదగాలి

● టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు ● టెన్త్ టాపర్లకు గ్రీన్ గోగినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం



**అవనిగడ్డ,కలంకౌంటర్:** పేద విద్యార్థినులు ప్రతిభతో ఎదగాలని టీడీపీ అవనిగడ్డ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు అన్నారు. శుక్రవారం అవనిగడ్డలోని టీడీపీ మండల కార్యాలయంలో గోగినేనిపాలెం జిల్లాపరిషత్ హైస్కూలులో ఉత్తమ ఫలితాలు సాధించిన బాలికలను టీడీపీ ఆధ్వర్యంలో చిట్టిబాబు సత్కరించారు. 500పైగా మార్కులు పొందిన విద్యార్థినులు కోనేరు వల్లి కుమారి (541–వెలివోలు), యలకొండ నాగ సాయిలక్ష్మి (531–చిన్నకళ్ళేపల్లి), ములగాలపల్లి హాసిని (524– చిన్నకళ్ళేపల్లి)లకు గ్రీన్ గోగినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 15వేలు ఆర్థికసాయం అందచేశారు. చందన నరసింహారావు, లింగం బాబురావు, అడపా వెంకటేశ్వరావు, అన్నపరెడ్డి రాందాస్, గ్రీన్ గోగినేని ఫౌండేషన్ ప్రవీణ్, చెన్ను బాబురావు పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న శ్రీరాం తాతయ్య దంపతులు





**మోపిదేవి,కలంకౌంటర్ :** కృష్ణా జిల్లా మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వచనాలు అందుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య).

# మజ్జిగ పంపిణీ



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం ఉదయం నడక మిత్ర మండలి , మహిళా విభాగం ఆధ్వర్యంలో 28వ రోజు మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి సహకరించిన వారు పి సురేష్ మోహన్ . ఈ కార్యక్రమానికి అధ్యక్షులు జల్లు మురళి నాథ్ , వేద లక్ష్మీనరసింహ, జోన్ చైర్మన్ కారుమూరి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఐ క్యాంపు





**నరసరావుపేట,కలంకౌంటర్ :** వాసవి క్లబ్ ప్లాటినం, గ్లోబల్, ఫ్యామిలీస్ ఆధ్వర్యంలో నకరికల్లు లో నిర్వహించిన ఐ క్యాంపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్యవైశ్య అన్నదాన నిర్వహణ కమిటీ కన్వీనర్ బత్తుల మురళి.

# నగరంలో ఫుట్ పాత్ లపై ఉన్న షాపులను, బండ్లను తొలగించండి - కమిషనర్ ఎన్.మౌర్య





**తిరుపతి,కలంకౌంటర్ :** నగరంలోని ఫుట్ పాత్ లపై అడ్డదిడ్డంగా ఏర్పాటు చేసిన షాపులను, బండ్లను తొలగించి పాదచారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం నగరంలోని 36 వ వార్డులోని గిరిపురం, రాజన్న పార్కు రామచంద్ర పుష్కరిణీ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని పలు ప్రాంతాల్లో పాదచారులకు ఇబ్బందికరంగా ఫుట్ పాత్ లపై దుకాణాలు, బండ్లు పెట్టి వ్యాపారాలు చేయడంతో పాదచారులకు ఇబ్బందికరంగా మారిందనే పిర్యాదులు ఎక్కువయ్యాయని అన్నారు. ప్లానింగ్ అధికారులు నగరంలోని ఫుట్ పాత్ లపై ఉన్న షాపులను, బండ్లను తొలగించాలని అన్నారు. ఎవరైనా ఫుట్ పాత్ లు ఆక్రమించి షాపులు పెడితే అపరాధ రుసుములు విధించాలని అధికారులను ఆదేశించారు. రాజన్న పార్కులో పాడైన ఆట వస్తువులను మరమ్మత్తులు చేయాలని, పెయింటింగ్స్ వేయించి శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట తుడా ఈ. ఈ. రవీంద్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి. ఈ.లు వెంకట ప్రసాద్, మధు, శిల్ప, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

# మతసామరస్యానికి ప్రతీకగా బక్రీద్ పండగను నిర్వహించుకోవాలి - జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**విజయనగరం,కలంకౌంటర్:** బక్రీదు (ఈదుల్ అజ్ హా) పండగను మతసామరస్యానికి ప్రతీకగా కుల, మతాలకు అతీతంగా సోదరభావంతో, శాంతియుతంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ముస్లిం సోదరులకు బక్రీద్ (ఈదుల్ అజ్ హా) పండగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – బక్రీద్ (ఈదుల్ అజ్ హా) పండగ భక్తికి ప్రతీకని, పండగను ముస్లిం సోదరులు మతసామరస్యంను పాటిస్తూ, శాంతియుతంగా నిర్వహించుకోవాలన్నారు. బక్రీద్ పండగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత పోలీసు అధికారులు ముందస్తు భద్రత చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోని మసీదుల వద్దకు బక్రీదు పండగ సందర్భంగా ముస్లిం సోదరులు సందర్శించి, ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టే అవకాశం ఉన్నందున మసీదుల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యమైన మసీదుల వద్ద డ్రోన్స్, సిసి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ పోలీసు స్టేషను పరిధిలోని మసీదులను కవర్ చేస్తూ పెట్రోలింగు నిర్వహించే విధంగా భద్రత చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు, ఇతర వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వాహనాల పార్కింగు చేసుకోవాలన్నారు. మతసామరస్యానికి ఎటువంటి విఘాతం కలగకుండా ప్రతీ ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటిస్తూ, సామాజిక బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ముస్లిం–హిందువుల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే సామాజిక మాధ్యమాల్లో ప్రచారమయ్యే అసత్య ప్రచారాలను నమ్మవద్దన్నారు. మతాలు, కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే వ్యక్తులు లేదా వస్తువులు కనబడితే సమాచారాన్ని డయల్ 112 లేదా స్థానిక పోలీసులకు అందించాలని ప్రజలకు జిల్లా ఎస్పీ నకుల్ జిందల్ పిలుపునిచ్చారు. బక్రీద్ పండగ ప్రశాంతయుతంగా ముగిసే విధంగా భద్రత చర్యలు చేపట్టాలని, భద్రత ఏర్పాట్లను సంబంధిత డీఎస్పీలు, సిఐలు పర్యవేక్షించాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.

# వైభవంగా సామూహికంగా సత్యదేవుని వ్రతాలు

**అవనిగడ్డ,కలంకౌంటర్ :** లక్ష్మీనారాయణ స్వామివారి ఆలయ ఆవరణంలో ఆస్థాన మండపంలో సామూహిక సత్యదేవుని వ్రతాలు వైభవంగా జరిగాయి జేష్ఠ శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం నిర్వహించిన ఈ వ్రతాలలో దంపతులకు ఆలయ ధర్మకర్త పోతరాజు భాస్కరరావు అన్నపూర్ణ దంపతులు ఉచితంగా పూజా సామాగ్రి అందజేశారు అర్చక స్వాములు నరసింహమూర్తి పవన్ కుమారులు కథల రూపంలో వ్రత ప్రాముఖ్యతను వివరించారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేయగా ఆలయ కార్య నిర్వహణ అధికారి ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.



# రోస్టర్ విధానం పాటించకుండా బీసీ లకు అన్యాయం - శెకుబోయిన సుబ్రమణ్యాం

**మచిలీపట్నం,కలంకౌంటర్ :** కృష్ణ విశ్వవిద్యాలయ ఉద్యోగ నియామకాల్లో రోస్టర్ విధానాన్ని పాటించకుండా బీ.సీలకు అన్యాయం చేస్తున్నారని కృష్ణా జిల్లా బీ.సీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శెకుబోయి–న సుబ్రహ్మణ్యం ఆరోపించారు. జనాభా దామాషా ప్రకారం బీ.సీలకు నూటికి 25% తో పాటు జనరల్ కోటాలో మరికొన్ని ఉద్యోగాలు రోస్టర్ విధానాన్ని అమలు పరచడం ద్వారా ఇవ్వాలన్నారు. కానీ అందుకు భిన్నంగా యూనివర్సిటీలో 110 నాన్ టీచింగ్, ఒప్పంద, ఔట్సోర్సింగ్ ఉద్యోగాలకు గాను కేవలం 16 మంది బీ.సీ లు మాత్రమే ఉద్యోగాల్లో ఉండడం గుర్తించాలని సుబ్రమణ్యం కోరారు. చట్టబద్ధంగా బీసీలకు రావాల్సిన రిజర్వేషన్లను అమలుపరచాలని సుబ్రమణ్యం డిమాండ్ చేశారు. బీసీలకు చట్ట ప్రకారం రావాల్సిన రిజర్వేషన్లు తుంగలో తొక్కితే ఊరుకోమని హెచ్చరించారు. రోస్టర్ విధానాన్ని పక్కాగా అమలు పరచకపోతే తగిన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. వి. సి. సానుకూలంగా స్పందించారని సుబ్రమణ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కోమటి శ్రీను, చేబోయిన కోటేశ్వరరావు, ఎం. పవన్, పెద్దిబోయిన సాంబ, ఎన్. బాలాజీ తదితర బిసి నాయకులు పాల్గొన్నారు.



# 8 జిల్లాలతో 'విశాఖ ఎకనమిక్ రీజియన్'

(మొదటిపేజీ తరువాయి)

ఉత్పత్తి చేసుకుంటే విద్యుత్ సరఫరా నష్టాలు అనేవి ఉండవు. ఈవీ వాహనాలకు అందరూ మళ్లితే రవాణా ఖర్చులు కూడా పూర్తిగా తగ్గిపోతాయి. సోలార్, విండ్ పవర్‌తో పాటు పంప్డ్ ఎనర్జీ, బ్యాటరీ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇందుకుతగ్గ వనరులు రాష్ట్రంలో పుష్కలంగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ఆశయం నెరవేరేందుకు నీతి ఆయోగ్ సహకారం కూడా కోరుతున్నాను.' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెంచేలా ప్రణాళికలు :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎనర్జీ ట్రాన్సిషన్ రోడ్ మ్యాప్‌పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం – నీతి ఆయోగ్, ఐఎస్ఈజీ ఫౌండేషన్ మధ్య ముఖ్యమంత్రి సమక్షంలో అవగాహనా ఒప్పందం కుదిరింది. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 27.3 గిగావాట్లుగా ఉంది. రాష్ట్రంలో 2019లో 55.6 బిలియన్ యూనిట్లుగా ఉన్న విద్యుత్ డిమాండ్ 2025 నాటికి 69.7 బి.యూ.కు చేరింది. ఇందులో పరిశ్రమలో రంగంలో 4.8 శాతం, గృహ వినియోగానికి 5.1 శాతం మేర డిమాండ్ పెరిగింది. వచ్చే ఏడాదికి రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ 88.6 బి.యూ నుంచి 2035 నాటికి 163.9 బి.యూ. కు చేరుకోనుంది. ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద 2029 నాటికి 78.50 గిగావాట్ల సోలార్ విద్యుత్, 35 గిగావాట్ల విండ్, పంప్డ్ స్టోరేజ్ 22 గిగావాట్లు, గ్రీన్ హైడ్రోజన్ 1.50ఎంఎంపీటీఏ, బ్యాటర్ స్టోరేజ్ 25 గిగావాట్లు, ఇథనాల్ 1,500 కెఎల్‌పీడీ, 5,000 ఈవీ చార్జింగ్ స్టేషన్లు, 10,000 టీపీడీ బయో సీఎన్జీ–సీబీజీ లక్ష్యం. క్లీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్రానికి ఇప్పటిదాకా రూ. 5.78 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. దీంతో 57.7 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కానుంది. ఈ సమావేశంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యం, సీఎస్ విజయానంద్, ఐఎస్ఈజీ ఫౌండేషన్ ప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ మృతి కి సంతాపం - మంత్రి నారా లోకేష్



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** చల్లపల్లి రాజా కుమారుడు, మచిలీపట్నం మాజీ ఎంపీ శ్రీమంతు రాజా యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ బహద్దూర్ మృతిపట్ల నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. విద్య, రాజకీయ, సామాజిక రంగాల్లో అంకినీడు ప్రసాద్ విశేష సేవలు అందించారు. చల్లపల్లిలోని ఎస్సార్ వైఎస్పీ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ గా పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషిచేశారు. జమిందారు వ్యవస్థలో ప్రజలకు అన్ని విధాల అండగా నిలిచిన చరిత్ర చల్లపల్లి జమిందారు వంశీయుల సొంతం. మోపిదేవి, శ్రీకాకుళం, పెదకళ్లేపల్లి, యార్లగడ్డ, శివగంగ ప్రాంతాల్లో దేవాలయాల అభివృద్ధికి విశేష కృషి చేశారు. ఆయన మరణం చల్లపల్లి ప్రాంతానికి తీరనిలోటు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

# ఎన్టీఆర్ స్మారక అవార్డుల గ్రహీతలకు సన్మానం





**గంపలగూడెం (ఎన్ టి ఆర్ జిల్లా),కలంకౌంటర్ :** గంపలగూడెం మండలం పెనుగోలనులో శుక్రవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు స్మారక అవార్డు గ్రహీతలు కంచర్ల ముత్య ప్రసాద్ , నాళ్ల చినసత్యం బాబును ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్య వివిధ విభాగాలకు చెందిన నాయకులు , సాయి బాబా సేవాకమిటి సభ్యులు శాలువా కప్పి వారి సేవలను కొనియాడారు

# రైతుసంక్షేమంతోనేరాష్ట్రాభివృద్ధి-ఎమ్మెల్యేఇంటూరి





**కందుకూరు,కలంకౌంటర్ :** రైతుల సంక్షేమం ద్వారా రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న నమ్మకంతో ప్రభుత్వం సమగ్ర అభివృద్ధికి శ్రీకారం చుట్టిందని, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం లింగసముద్రం మండలంలోని అన్నెబోయినపల్లి పంచాయతీ పరిధిలోని వెంకంపేట బ్రాంచ్ వద్ద రూ.75 లక్షల ఓ అండ్ ఎం (ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) నిధులతో రాళ్లపాడు ప్రాజెక్టు కాలువలు మరియు రహదారుల పునరుద్ధరణ పనులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు కాలువలు 0 నుండి 15 కిలో మీటర్ల దూరం వరకు గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి ముహూర్తపు కొబ్బరి కాయను కొట్టి, స్వయంగా జెసిబి తో జంగిల్ క్లియరెన్స్ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ, రైతుల సంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసిందన్నారు. రాళ్లపాడు ప్రాజెక్టు అభివృద్ధికి రూ.75 లక్షలతో పాటు అదనంగా రూ.30 లక్షలు కేటాయించి కాలువల మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాళ్లపాడు ప్రాజెక్టు చైర్మన్ వి. వెంకటేశ్వర్లు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఎస్. మనోహర్, రెడ్డి, ఉమ్మనేనిసుబ్బారావు, బుచ్చయ్య చౌదరి,అల్లం సుబ్బారావు ఏ. వెంకటేశ్వర్లు, ఎ. మాల్యాద్రి, ఏందేటి ప్రసాద్, రామయ్య ,కూటమి నాయకులు, రెవెన్యూ , ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నూతన కళ్యాణ మండపానికి శంకుస్థాపన చేసిన వేగా జ్యూయలర్స్ అధినేత నవీన్ దంపతులు









**చందోలు (బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లింగోద్వస్వామి వారి ఆలయ నైరుతి భాగంలో జీర్ణమైన శ్రీ స్వామివారి కళ్యాణ మండప స్థానములో నూతనముగా విశాలమైన శిలా కళ్యాణ మండపానికి వేగ జ్యువెలర్స్ అధినేత వనమా నవీన్ కుమార్ దంపతులు శంకుస్థాపన చేశారు. ఈ ఆలయం తూర్పు భాగంలో నూతనముగా నిర్మాణం చేయబడిన పురాణ కాలక్షేప భవన ప్రారంభోత్సవ0 శ్రీ తెల్లబాటి శ్రీనివాసరావు దంపతులు సనక రఘువంశీ దంపతులు ద్వారా జరిగింది . ఈ సందర్భంగా వాస్తు హోమము శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు సిఐ హజరత్ బాబు దంపతులు చందోలు ఎస్సై శివకుమార్ దంపతులు హాజరై స్వామివారికి తలంబ్రాలు సమర్పించారని, ఈ కార్యక్రమాలలో చందోలు కుంచల వారిపాలెం పొన్నూరు గ్రామాల నుండి భక్తులు విచ్చేశారని ఆలయ కార్యనిర్వహణాధికారి జి



నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

# టెన్త్ టాపర్లకు గ్రీన్ గోగినేని ఆర్థిక సాయం



**అవనిగడ్డ,కలంకౌంటర్:** పేద విద్యార్థినులు ప్రతిభతో ఎదగాలని టీడీపీ అవనిగడ్డ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు అన్నారు. శుక్రవారం టీడీపీమండలకార్యాలయంలో గోగినేనిపాలెం జిల్లాపరిషత్ హైస్కూలులో ఉత్తమ ఫలితాలు సాధించిన బాలికలను టీడీపీ ఆధ్వర్యంలో చిట్టిబాబు సత్కరించారు. 500పైగా మార్కులు పొందిన విద్యార్థినులు కోనేరు వల్లి కుమారి (541-వెలివోలు), యలకొండ నాగ సాయిలక్ష్మి (531-చిన్నకళ్ళేపల్లి), ములగాలపల్లి హాసిని (524- చిన్నకళ్ళేపల్లి)లకు గ్రీన్ గోగినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 15వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో చందన నరసింహారావు, లింగం బాబురావు, అడపా వెంకటేశ్వరావు, అన్నపరెడ్డి రాందాస్, గ్రీన్ గోగినేని ఫౌండేషన్ ప్రవీణ్, చెన్ను బాబురావు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ - ఎస్పీ గంగాధరరావు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** సమైక్యతను, సమానత్వాన్ని పెంపొందిస్తూ త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను ముస్లిం సోదర సోదరీమణులు ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యుల సమక్షంలో ఆనందంగా జరుపుకోవాలని కృష్ణాజిల్లా ప్రజలందరికీ ఎస్పీ ఆర్.గంగాధరరావు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ముస్లిం సోదరులు కూడా దేవునిపై నమ్మకాన్ని, విశ్వాసాన్ని కలిగి, ఎదుటివారికి సహాయం చేయాలనీ, సేవాభావం కలిగి ఉండాలని తెలియజేసే బక్రీద్ పండుగను సుఖశాంతులతో జరుపుకోవాలని ఎస్పీ తెలిపారు.

# టిడ్కో చైర్మన్ అజయ్ కుమార్ కు ఘనస్వాగతం పలికిన - జనసేన నేతలు



**తిరుపతి,కలంకౌంటర్ :** పహల్గాం ఉగ్రదాడిలో మృతి చెందిన జన సైనికుడు మధుసూదన రావు కుటుంబానికి.. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రూ. 50 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించిన విషయం విధితమే.. అందులో భాగంగా నెల్లూరు జిల్లా కావలిలో ఉన్న మధుసూదన రావు కుటుంబానికి రూ. 50 లక్షల చెక్కును జనసేన పార్టీ తరపున అందజేయడం కోసం.. శుక్రవారం ఉదయం రాష్ట్ర టిడ్కో చైర్మన్, జనసేన పార్టీ కాన్ఫ్లిక్ మేనేజ్మెంట్ హెడ్ వేములపాటి అజయ్ కుమార్ రేణిగుంట విమానాశ్రయానికి చేరుకోగా.. వారికి తిరుపతి జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రోగ్రామ్ కమిటీ మెంబర్ సుమన్ బాబు.. ఆ పార్టీ నేతలు బాలాజి, పవన్ కుమార్, సుధాకర్, నవీన్ కుమార్ తదితరులతో కలసి ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా, ఉమ్మడి నెల్లూరు జిల్లా జనశ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆప్కాబ్ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలియజేసిన బొబ్బా గోవర్ధన్



**అవనిగడ్డ,కలంకౌంటర్ :** ఆప్కాబ్ చైర్మన్ గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నేత గన్ని వీరాంజనేయులుని అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు బొబ్బా గోవర్ధన్ కలసి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు,ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ రావులతో కలిసి గోవర్ధన్ గన్ని వీరాంజనేయులు శుభాకాంక్షలు తెలిపారు.

# అమ్మవారి సేవలో తుడా చైర్మన్





**తిరుపతి,కలంకౌంటర్ :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని తుడా చైర్మన్, టీటీడీ బోర్డు ఎక్స్ అఫీషియో మెంబర్ డాక్టర్ సి. డాలర్స్ దివాకర్ రెడ్డి గారు శుక్రవారం సాయంత్రం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు,అర్చకులు ,దివాకర్ రెడ్డి కి అత్యంత సన్నిహితుడు మిత్రుడు టాక్ ఆఫ్ ది టౌన్ అధినేత మునిరామ్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఘన స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం కల్పించారు. దర్శనానంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితుల వేద ఆశీర్వాదం అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసారు. అనంతరం ఆలయం వెలుపల పలువురు స్థానికులు,కూటమి నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఆలయ ఇన్స్పెక్టర్లు ప్రసాద్, సుభాస్కర్,కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు,

# తుంగలవారిపాలెంలో వెల్లువిరిసిన ఆధ్యాత్మికత



**అవనిగడ్డ,కలంకౌంటర్ :** తుంగలవారిపాలెంలోఆధ్యాత్మిక శోభ వెల్లి విరీచిందిఅవనిగడ్డ మండల పరిధిలో తుంగలవారిపాలెం గ్రామంలో 3,4,5,6,తేదీలలో తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ కృష్ణాజిల్లా శాఖ జిల్లా కోఆర్డినేటర్ సి వి కె ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక ధార్మిక కార్యక్రమాలు మంగళవారం ఉదయం ప్రారంభించి ఉదయం సాయంత్రం మూడు రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు శ్రీ కోదండ రామాలయంలో నిర్వహించారు నాలుగవ రోజు అయిన శుక్రవారం దీవి మురళీకృష్ణమాచార్యులు వేద మంత్రోచ్ఛారణ నడుమ పూజలు అర్చనలు నిర్వహించారు 4వ రోజు శుక్రవారం కుంకుమ పూజలు నిర్వహించగా పూజా సామాగ్రి లక్ష్మీదేవి రూపు పసుపు కుంకుమ కంకణాలుతిరుమల తిరుపతి దేవస్థానం వారు మండల ధర్మచార్యులు అన్నపరెడ్డి కృష్ణ అందజేశారు ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం మోపిదేవి మండల ధర్మాచార్యులు గరికిపాటి వీరాంజనేయులు విశ్వహిందూ పరిషత్ ప్రాంత సమరసత సహా ప్రముఖ్ లింగం బస శంకర్రావు భజన గురువు ప్రసాద్ స్వామి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేశారు ఈ సందర్భంగా సీతారాములవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించగా భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

# నూతన వధూవరులు నిషిత, చందు కిషన్ లను ఆశీర్వదించిన విక్కుర్తి..



**అవనిగడ్డ,కలంకౌంటర్ :** నూతన వధూవరులు నిషిత, చందు కిషన్ లను పారిశ్రామికవేత్త కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు ఆశీర్వదించారు. జితేంద్ర ట్రేడర్స్ అధినేత వడ్డీ రామకృష్ణ, సత్య విజయలక్ష్మి దంపతుల కుమార్తె నిషిత మలిశెట్టి వెంకటేశ్వరరావు, భరతవాణి దంపతుల కుమారుడు చందు కిషన్ ల వివాహం శుక్రవారం మచిలీపట్నంలోని జిల్లా కోర్టు సెంటర్లో గల రెవెన్యూ కళ్యాణ మండపంలో జరిగింది. వడ్డీ రామకృష్ణ ఆహ్వానం మేరకు వివాహానికి హాజరైన విక్కుర్తి శ్రీనివాస్, నూతన వధూవరులు చందు కిషన్, నిషిత దంపతులను ఆశీర్వదించారు.

# మచిలీపట్నం వేదికగా జాతీయ వాటర్ స్పోర్ట్స్

● మసులా బీచ్ ఫెస్టివల్ లో భాగంగా వాటర్ స్పోర్ట్స్ నిర్వహణ ● రాష్ట్రంలోనే తొలిసారిగా మంగినపూడి తీరంలో సీ కయాకింగ్ పోటీలు ● ఉత్సాహభరితంగా సాగుతున్న బీచ్ కబడ్డీ పోటీలు

**మచిలీపట్నం,కలంకౌంటర్ :** జాతీయ స్థాయి వాటర్ స్పోర్ట్స్ కు మచిలీపట్నం మంగినపూడి బీచ్ వేదికగా మారింది. మసులా బీచ్ ఫెస్టివల్ లో భాగంగా సీ కయాకింగ్, బీచ్ కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నారు. తొలి రోజున 12వ జాతీయ స్థాయి బీచ్ కబడ్డీ పోటీలను ప్రారంభించగా రెండవ రోజైన శుక్రవారం 3వ జాతీయ స్థాయి సీ కయాకింగ్ పోటీలు ప్రారంభమయ్యాయి. సుమారు 24 రాష్ట్రాల నుండి 2వేల మంది క్రీడాకారులు తరలి వచ్చారు. తొలిసారిగా సముద్రంలో కయాకింగ్ పోటీలు నిర్వహిస్తుండటంతో వీటిని చూసేందుకు పర్యాటకులు ఆసక్తి కనబరుస్తున్నారు. బీచ్ కబడ్డీ పోటీలకు దేశం నలుమూల నుంచి వివిధ రాష్ట్రాలకు చెందిన 22 మహిళల టీమ్ లు, 23 పురుషుల టీములు పాల్గొన్నాయి. సీనియర్స్ మహిళల పోటీల్లో బీహార్ పై ఉత్తరప్రదేశ్ జట్టు 50/5 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. గోవాపై హర్యానా జట్టు 49/6 పాయింట్ల తేడాతో గెలుపొందింది. ఢిల్లీపై ఆంధ్రప్రదేశ్ జట్టు 53/17 పాయింట్ల తేడాతో విజయాన్ని అందుకుంది. విదర్భ పై హిమాచల్ ప్రదేశ్ జట్టు 60/16 పాయింట్ల తేడాతో, తెలంగాణపై వెస్ట్ బెంగాల్ జట్టు 47/46 పాయింట్ల తేడాతో, పాండిచ్చేరిపై పంజాబ్ జట్టు 52/19 పాయింట్ల తేడాతో, ఉత్తరాంచల్ పై తమిళనాడు జట్టు 59/55 పాయింట్లతో, కర్ణాటకపై రాజస్థాన్ జట్టు 55/12 పాయింట్లతో విజయం సాధించాయి. అదే విధంగా పురుషుల విభాగంలో ఒడిస్సాపై కేరళ జట్టు 51/41 పాయింట్లతో, విదర్భపై ఢిల్లీ జట్టు 45/10 పాయింట్లతో, చత్తీస్ ఘడ్ పై మహారాష్ట్ర జట్టు 54/18 పాయింట్ల తేడాతో, జార?ండ్ పై హర్యానా జట్టు 55/14 పాయింట్లతో, తెలంగాణపై ఆంధ్రప్రదేశ్ జట్టు 49/22 పాయింట్లు



తేడాతో విజయం సాధించింది. కర్ణాటకపై ఉత్తరాఖండ్ జట్టు 47/26 పాయింట్లతో, పాండిచ్చేరిపై ఉత్తర ప్రదేశ్ జట్టు 58/32 పాయింట్లతో, మధ్యప్రదేశ్ పై తమిళనాడు జట్టు 48/33 పాయింట్లు తేడాతో గెలుపొందాయి.

## హెలీ రైడ్స్ ప్రారంభించిన మంత్రి..





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మసులా బీచ్ ఫెస్టివల్ లో భాగంగా మంగినపూడి బీచ్ లో హెలీ రైడ్స్ ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ .

## సీ కయాకింగ్ పోటీలు







**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం మంగినపూడి బీచ్ లో 3వ జాతీయ స్థాయి సీ కయాకింగ్ పోటీలను ప్రారంభించిన మంత్రి కొల్లు రవీంద్ర.

## మచిలీపట్నం బీచ్ ఫెస్టివల్ కార్యక్రమం లో దృశ్యాలు

























## నోరూరిస్తున్న ప్రసిద్ధి చెందిన వంటకాల రుచులు

**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మసుల బీచ్ ఫెస్టివల్ లో వివిధ ప్రాంతాలలో ప్రసిద్ధి చెందిన వివిధ రకాలైన ఫుడ్ స్టాల్, ఫుడ్ కోర్టులు, ఫాస్ట్ ఫుడ్స్, బిర్యానీ స్టాల్స్ ఏర్పాటు చేశారు.

**ప్రత్యేక స్థాలులో బందరు లడ్డు..** ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన బందరు కు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన బందరు లడ్డు, బందర్ హల్వా రుచులు ఆస్వాదించేందుకు ప్రత్యేక స్థాలు కేటాయించగా బీచ్ ఫెస్టివల్ కు విచ్చేసిన అశేష జనవాహిని బందరు లడ్డు రుచులు ఆస్వాదిస్తు న్నారు. అనకాపల్లి జిల్లాకు చెందిన మాడుగుల హల్వా, గోదావరి జిల్లాలకు చెందిన ప్రత్యేక వంటకాలు స్టాల్స్ ఏర్పాటు చేశారు.

**పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో..** జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఇమిటేషన్ జ్యువెలరీ మైక్రో ప్లేటింగ్ నగలు, ఆభరణాలు, బేవరేజెస్, ఫ్రూట్ పల్ప్, కోసియార్ కాజు వంటి స్టాల్స్ ఏర్పాటుతో పాటు ALEAP ( Association of Lady Entrepreneurs of AP) ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. గోదావరి జిల్లాల ప్రత్యేక వంటకాలు, లేసుల అమ్మకాలు,

**చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో..** జిల్లా చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ప్రసిద్ధి చెందిన చేనేత వస్త్రాల ప్రదర్శన, అమ్మకాలు, ఏర్పాటు చేశారు.

**ఆప్కో వస్త్రాలు ప్రత్యేక స్టాల్ ఏర్పాటు..** విజయ కృష్ణ మిల్క్ యూనియన్ పాల ఉత్పత్తులు ఉచిత న్యాయ సహాయం గురించి.. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్లో ఉచిత న్యాయ సహాయం గురించిన సమాచారంతో పాటు వివిధ చట్టాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు. డి ఆర్ డి ఎ, మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాలు తయారుచేసిన ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలు నిర్వహించారు. అమ్యూజ్మెంట్ సంబంధించి జైంట్ వీల్ కొలంబస్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది .








Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com